- నిందితుల జాబితాలో ఆప్‌ను చేరుస్తం: ఈడీ
- ఐఎంఏ అధ్యక్షుడిపై సుప్రీంకోర్టు ఆగ్రహం
- నాకు నితీశ్ సంపూర్ణ మద్దతు: తేజస్వీ యాదవ్
- మలివాల్‌పై దాడి నిజమే.. ఆప్ ఒప్పుకోలు
- బైడన్‌ను చంపాలనుకున్నా: సాయివర్షిత్

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

బుధవారం WEDNESDAY 15.5.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 14 + 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 321 ‖ వెల (Price) రూ.6.50 | అష్టమి

బుధవారం, సూర్యోదయం: 5-44, సూర్యాస్తమయం: 6-41. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం శుక్ల పక్షం తిథి: అష్టమి పూర్తి. నక్షత్రం: ఆశ్లేష పగలు 3-25 వరకు. వర్జ్యం: తెల్లవారుజామున 4-50 నుంచి మర్నాడు ఉదయం 6-37 వరకు. రాహుకాలం: పగలు 12-12 నుంచి పగలు 1-49 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 11-46 నుంచి పగలు 12-38 వరకు. అమృతకాలం: పగలు 1-39 నుంచి పగలు 3-25 వరకు. బగలాముఖి జయంతి.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## నాలుగురోజుల్లో నైరుతి రాక

ఈనెల 19న అండమాన్‌ను తాకనున్న రుతుపవనాలు

జూన్ 1న కేరళ తీరానికి.. › 10

వాతావరణ శాఖ చల్లటి కబురు



## వారమంతా వానలే

పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

ఖమ్మంలో గాలివాన బీభత్సం

నల్లగొండ జిల్లాలో వర్షాలు..

పిడుగుపాటుకు ఒకరు మృతి › 10

## 65.67% పోలింగ్

రాష్ట్రవ్యాప్తంగా 2019 కంటే 2.90% అధికంగా ఓటింగ్

గ్రామీణంలో భారీగా నమోదు

జీహెచ్ఎంసీలో పెరిగిన శాతం

భువనగిరిలో అత్యధికం..

హైదరాబాద్‌లో అత్యల్పం › 10



## బీఆర్ఎస్ కౌన్సిలర్‌పై కాంగ్రెస్ దాడి

పోలీసులు చూస్తుండగానే ఇంట్లోకి వెళ్లి దౌర్జన్యం

కర్రలతో దాడిలో కౌన్సిలర్ భర్తకు తీవ్ర గాయాలు

అశ్వారావుపేటలో బీఆర్ఎస్ కార్యకర్తపై పోలీసుల దాష్టీకం

కాంగ్రెస్‌నేతపై ఫిర్యాదు చేసినందుకు దాడి


బాధితుడికి మద్దతుగా ఆదివాసీల రాస్తారోకో › 2

## రవాణాశాఖ చెక్ పోస్టులు రద్దు!

కోడ్ ముగియగానే అధికారికంగా అమలు

రాష్ట్రంలో 15 చెక్‌పోస్టులు

సిబ్బందిని వివిధ జిల్లాల్లో వాడుకోవాలని నిర్ణయం › 3






## • టీచర్లపై పోలీసుల లాఠీచార్జ్!



పోలింగ్ విధులు నిర్వర్తించినందుకుగాను జీవో 61 ప్రకారం తమ రెమ్యూనరేషన్ చెల్లించాలని కోరిన ఉపాధ్యాయులపై పోలీసులు ప్రతాపం చూపారు. నారాయణఖేడ్‌లోని పంపిణీ కేంద్రం వద్ద నిరసనకు దిగిన టీచర్లపై లాఠీచార్జి చేశారు. ఈ ఘటనపై ఉపాధ్యాయ సంఘాలు తీవ్రస్థాయిలో మండిపడ్డాయి. టీచర్లను పోలీసులతో కొట్టించిన ఆర్డీవోపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. › 2

## • వడ్లు కొనండి బాంచెన్!!



యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ ఎదుట ఆకుతోటబావి తండా రైతులు మంగళవారం చేపట్టిన ఆందోళనలోనిదీ దృశ్యం. సర్కారు సకాలంలో ధాన్యం కొనకపోవడంతో వర్షాలకు వడ్లు తడిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేస్తూ రైతులు కలెక్టరేట్ ఎదుట నిరసనకు దిగారు. వారిని అక్కడినుంచి పంపించేసేందుకు పోలీసులు ప్రయత్నించగా.. తమ కష్టాలను తీర్చాలంటూ గిరిజన రైతులు పోలీసుల కాళ్లు మొక్కారు. › 10



# బీజేపీతో కాంగ్రెస్ డమ్మీ ఫైట్

- ఆ రెండు జాతీయ పార్టీలకు ముచ్చెమటలు పట్టించాం
- కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటులో ప్రాంతీయ పార్టీలదే హవా
- జాతీయ రాజకీయాల్లో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాం
- కేసీఆర్ బస్సుయాత్రతో తెలంగాణ రాజకీయాల్లో మలుపు
- లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ మంచి ఫలితాలు సాధిస్తది
- ఓట్లేసిన ప్రజలకు కృతజ్ఞతలు.. క్యాడర్‌కు అభినందనలు
- మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

రాజన్న సిరిసిల్ల, మే 14 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు బీఆర్ఎస్ ముచ్చెమటలు పట్టించిందని బీఆర్ఎస్ అధ్యక్షుడు కే తారకరామారావు పేర్కొన్నారు. కేంద్రంలో ఎన్డీయే, ఇండియా కూటములు అధికారంలోకి వచ్చే అవకాశం లేదని, ప్రాంతీయ పార్టీల హవా కొనసాగబోతున్నదని చెప్పారు. బీఆర్ఎస్, వైఎస్సార్సీపీ, బిజూ జనతాదళ్ లాంటి పార్టీలు, ప్రాంతీయశక్తులే రేపు నిర్ణయాత్మకమైన పాత్ర పోషిస్తాయని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేసిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. మంగళవారం ఆయన రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణభవన్‌లో పార్లమెంటు ఎన్నికల పోలింగ్ సరళిపై కార్యకర్తలు, నాయకులతో సమీక్షా సమావేశం › 2వ పేజీలో

# కాంగ్రెస్‌లో టూరిజం!

## ఆసక్తికరంగా ఖమ్మం మంత్రుల టూర్లు.. శ్రీధర్‌బాబు ఫాంహౌజ్‌కు భట్టి, ఎమ్మెల్యేలతో కేరళకు పొంగులేటి

### రేవంత్ ఇలాకాలో కాంగ్రెస్‌కు రిక్తహస్తం?

మహబూబ్‌నగర్‌లో 2 లక్షల మెజార్టీ సాధిస్తానని బీజేపీ నేత డీకే అరుణ ధీమా

స్వల్ప మెజార్టీతో గట్టెక్కుతామేమో.. › 3

ఫలితంపై కాంగ్రెస్‌లో దింపుడు కల్లం ఆశ

సిట్టింగ్ సీటు మల్కాజిగిరిలో సేమ్ సీన్

ఓటింగ్‌పై కాంగ్రెస్‌లో ఊహాగానాలు




### 13 సీట్లు గెలుస్తున్నాం

కాంగ్రెస్‌కు పక్కాగా తొమ్మిది స్థానాలు

కంటోన్మెంట్‌లో 20 వేల మెజార్టీ ఖాయం

దేశంలో బీజేపీకి 210 సీట్లు మించవు

మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి › 2

ఎన్నికల తెల్లారే టూర్లు.. రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్షకు మంత్రుల డుమ్మా

లోక్‌సభ ఓటింగ్‌పై కాంగ్రెస్ సమీక్ష సమావేశానికీ గైర్హాజరు



మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయన స్వగ్రామం ధన్వాడలో పూజలు చేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి.



ఎమ్మెల్యేలతో కలిసి విమానంలో కొచ్చిన్‌కు బయల్దేరిన పొంగులేటి

హైదరాబాద్, మే 14 (నమస్తే తెలంగాణ): పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ముగిసిన మరుసటి రోజే అధికార కాంగ్రెస్ పార్టీలో చోటు చేసుకున్న రెండు పరిణామాలు అటు పార్టీ వర్గాల్లోనూ, ఇటు రాజకీయ వర్గాల్లోనూ హాట్ టాపిక్‌గా మారాయి. సాధారణంగా ఏ పార్టీ అయినా పోలింగ్ ముగిశాక ఓటింగ్ సరళి, పార్టీ విజయావకాశాలను సమీక్షించుకుంటాయి. పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం తన ఇంట్లో పార్టీ ముఖ్య నాయకులతో పార్లమెంట్ ఎన్నికలపై సమీక్షించారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరుకాలేదు. మరో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్వగ్రామం ధన్వాడకు వెళ్లి ఆయనతో భేటీ కావడం, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సొంత జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి కేరళ వెళ్లడం చర్చకు కారణమయ్యాయి. పార్లమెంట్ ఎన్నికలను › 3వ పేజీలో



### రేవంత్‌రెడ్డికి ఆగస్టు సంక్షోభం


రాష్ట్రాన్ని పెనుప్రమాదంలోకి నెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

గ్యారెంటీలను నమ్మని ప్రజలు

12 సీట్లలో మేం గెలవబోతున్నం

బీజేపీ ఎంపీ కే లక్ష్మణ్ వెల్లడి

హైదరాబాద్, మే 14 (నమస్తే తెలంగాణ): రైతు రుణమాఫీ అమలు చేయకపోతే సీఎం రేవంత్‌రెడ్డికి ఆగస్టు సంక్షోభం తప్పదని ప్రజలు అనుకుంటున్నారని బీజేపీ ఎంపీ కే లక్ష్మణ్ చెప్పారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి నేలవిడిచి సాము చేశారని, › 2వ పేజీలో



# మెట్రోను అమ్ముకుంటే అమ్ముకోనీ.. మనమేం చేస్తం!

## ఎల్ అండ్ టీ తన ఆస్తిని అమ్ముకుంటే మేం చేసేదేముంటది?: సీఎం

- వారి ఆస్తిని వాళ్లెప్పుడైనా అమ్ముకోవచ్చు
- రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లపై దృష్టి
- కరెంటు సమస్యలపై బద్నాం చేస్తున్నరు
- జిల్లాలను పునర్వ్యవస్థీకరించి తీరుతం
- అఖిలపక్షంతో చర్చించాకే ధరణిపై నిర్ణయం
- రేషన్‌షాపుల్లో బియ్యం, 9 రకాల వస్తువులు
- మూసీని ఆదాయవనరుగా వాడుకుంటం
- హైదరాబాద్ తరహాలో వరంగల్ అభివృద్ధి
- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, మే 14 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఫ్రీబస్ పథకంతో మెట్రో ఆదాయానికి గండిపడుతున్నదని, ఇది ఇలాగే కొనసాగితే నిర్వహణ కష్టమని, కాబట్టి ఈ ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతల నుంచి తప్పుకుంటామంటూ ఎల్అండ్‌టీ సంస్థ ప్రెసిడెంట్, సీఎఫ్‌వో ఆర్ శంకర్‌రామన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తేలిగ్గా తీసుకున్నారు. మెట్రోను అమ్ముకోవాలంటే అమ్ముకోవచ్చని, వారి ఆస్తిని వారు అమ్ముకుంటామంటే అడ్డుకునేందుకు తామెవరిమని ప్రశ్నించారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మీడియాతో సీఎం చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ముచ్చటించారు. కరెంట్ విషయంలో ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొచ్చేందుకు బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ఒక మెకానిజం ఏర్పాటు చేశారని ఆరోపించారు. కరెంట్ విషయంలో కావాలనే కొందరు అధికారులు తప్పుడు విధానాలు అవలంబిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో › 2వ పేజీలో

# మోదీ సీట్లో ఎవరు?

## ది ఎకానమిస్ట్ వెబ్‌సైట్‌లో ప్రత్యేక కథనం.. రాజకీయ వర్గాల్లో కలకలం

- 4 దశల్లోనూ పడిపోయిన పోలింగ్ శాతం
- మోదీపై ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి
- వెరసి బీజేపీలోనూ మొదలైన అంతర్మథనం
- 'మోదీ తర్వాత..' ఎవరన్న దానిపై పెద్ద చర్చ
- బీజేపీకి ఒక విధంగా మోదీ నష్టదాయకమే
- 2019లో మోదీని చూసే బీజేపీకి పడ్డ ఓట్లు
- మోదీ తర్వాతే బీజేపీ అన్నట్టు మారిన చిత్రం
- ఇప్పుడు మోదీ రిటైరైతే, బీజేపీకి గడ్డుపరిస్థితే
- అందుకే, మోదీ వారసుడిని నిర్ణయించడం బీజేపీ అధిష్ఠానం ముందున్న పెద్ద సవాలు
- వారసుడి రేసులో అమిత్ షా, యోగి, గడ్కరీ
- బ్రిటిష్ వీక్లీ మ్యాగజైన్ 'ది ఎకానమిస్ట్' కథనం


Who could replace Narendra Modi?

A leadership struggle is brewing in India's ruling party

బీజేపీలో మోదీ తర్వాత ఆ స్థానాన్ని భర్తీ చేసేవారు ఎవరంటూ బ్రిటిష్ వీక్లీ మ్యాగజైన్ 'ది ఎకానమిస్ట్' ప్రచురించిన కథనం క్లిప్పింగ్

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, మే 14 (నమస్తే తెలంగాణ): 'బీజేపీలో అన్నీ తానై నడిపిస్తున్న ప్రధాని మోదీ తర్వాత ఆయన రాజకీయ వారసత్వాన్ని కొనసాగించేది ఎవరు?'.. బెయిల్‌పై ఇటీవల విడుదలైన ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ లేవనెత్తిన ఈ ప్రశ్న దేశీయ రాజకీయాల్లో ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశం అవుతున్నది. అయితే, ప్రధాని మోదీపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతున్నదని, దీంతో మోదీ వారసుడు ఎవరన్న దానిపై బీజేపీలోనూ పెద్దఎత్తున చర్చ మొదలైందని బ్రిటిష్ వీక్లీ మ్యాగజైన్ 'ది ఎకానమిస్ట్' ఓ ప్రత్యేక కథనంలో పేర్కొంది. మోదీ వల్ల బీజేపీకి ఓ రకంగా నష్టమేనని పేర్కొన్న వార్తాపత్రిక.. దానికి గల కారణాలనూ వివరించింది. అలాగే, మోదీకి › 7వ పేజీలో

### బీజేపీకి మ్యాజిక్ ఫికర్!

200 సీట్లు కష్టమేనంటున్న సెఫాలజిస్టులు

7 అంశాలను బట్టి విశ్లేషిస్తున్న రాజకీయ నిపుణులు

నాలుగు దశల పోలింగ్‌లో భారీగా తగ్గిన ఓటింగ్

మార్కెట్ల కుదేలు, ప్రధాని ప్రసంగాలే సంకేతాలు › 7



### పేదోడు బుల్లెట్ రైలెక్కుతాడా?

మాలాంటోళ్లకు ఆ రైళ్లతో ఏం ఉపయోగం?

భూములు తీసుకున్నా పిల్లలకు జాబ్స్ ఇవ్వలే

వాళ్లు చెప్పే అభివృద్ధి అంతా ధనికులదే!

బీజేపీపై మహారాష్ట్ర పాల్గఢ్ వాసుల ఆగ్రహం